


ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం జనవరి 13 , 2024 10 పేజీలు

# ఏరువాక ఫౌండేషన్ వ్యవసాయ వార్షిక అవార్డుకు జిల్లా అధికారి ఎంపిక కావడం అభినందనీయం



## ❁ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 12,సూర్య మేజర్ న్యూస్ :**

వ్యవసాయ రంగంలో కృషిని గుర్తించి, తదుపరి ప్రయత్నాలను ప్రేరేపించడానికి వివిధ విభాగాలలో ఏరువాక ఫౌండేషన్ వారు అందించే ప్రతిష్టాత్మకమైన ఏరువాక వ్యవసాయ వార్షిక అవార్డులకు జిల్లా అధికారి ఎంపిక కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో వార్షిక అవార్డుకు ఎంపికైన జిల్లా పశు వైద్య, సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. వై. రమేష్ కుమార్‌కు మొక్కలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తున్న వ్యవసాయ కళాశాలలు, అనుభంద విభాగాలలో, వ్యవసాయ కంపెనీలు, కెవికెలలో పని చేస్తున్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు, పాత్రికేయులు, అగ్రి యాప్స్, సామాజిక మాధ్యమాల నిర్వాహకుల, సృజనాత్మక రైతుల యొక్క విశిష్టమైన సేవలను ఏరువాక ఫౌండేషన్ గుర్తించి ఈ అవార్డులను అందిస్తుందని, ఈ క్రమంలో ఈ సంవత్సరం ఉత్తమ శాస్త్రవేత్త విభాగంలో పశు వైద్య విస్తరణ నిపుణులుగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20, 21 తేదీలలో మేడ్చల్లోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్-దూలపల్లి లో జరుగనున్న అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం జరుగుతుందని, వ్యవసాయ, అనుబంధ సంఘాల నిపుణులచే ఎగ్జిబిషన్, సెమినార్, ప్యానల్ చర్చలు జరుగుతాయని తెలిపారు.

# పాఠకులకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచాలి..జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి 12 జనవరి, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలో నూతనంగా చేపట్టిన జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని, పాఠకులకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్మితమవుతున్న జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం జిల్లా కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శాఖా గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు సర్నార్థమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి.కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్**
**జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**

స్వామి వివేకానందా జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్. అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద 161 జయంతి సందర్భంగా జడ్పి సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి







పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానందా అని కొనియాడారు. మూఢనమ్మకాలు నమ్మవద్దని, యువతరాన్ని ఉత్తేజపరిచి లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించవద్దని యువతకు పిలుపునిచ్చారు. ఉన్నత చదువులు చదివి దేశానికి, సమాజానికి ఉపయోగపడాలని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతరం చేతుల్లోనే ఉందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో వంద శాతం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమానికి హాజరైన యువతీ యువకులు, అధికారులతో ఓటు హక్కు నమోదు పై కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా యువత ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆహ్వానితులను అలరించాయి. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు, మెమొంటోలను ప్రధానం చేశారు. అనంతరం పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వివిధ స్టాల్ లను కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్థానిక వివేకానంద చౌక్ లోని విగ్రహం వద్ద స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్, యువజన సంఘాల ప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, కళాకారులు, యువజన సంఘాల ప్రతినిధులు, అధికారులు, యువత, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం, 13 జనవరి 2024

# మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన మాజి ఎమ్మెల్యే ఓదెలు





**మందమర్రి టౌన్, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. పట్టణంలోని యాపల్ ఏరియాలో అనారోగ్యంతో మృతి చెందిన కొండి భూమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక అందజేశారు. 18వ వార్డు గాంధీనగర్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు బర్ల సదానందం తండ్రి రుక్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మూడవ జోన్ కు చెందిన పాత్రికేయుడు రెహమత్ ఖాన్ తండ్రి దౌలత్ ఖాన్ అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం 16వ వార్డుకు చెందిన కుంచాల ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, పైడిమల్ల నర్సింగ్, ఎండి ఇసాక్, బచ్చలి భీమయ్య, రాయబారపు కిరణ్, ఎర్ర రాజు, ఎండి జావిద్ ఖాన్ లు పాల్గొన్నారు.

# యువత అవినీతిని ప్రశ్నించాలి

- నిరంతర చైతన్యం, ప్రశ్నించడం ద్వారానే అవినీతిని నిర్మూలించవచ్చు

- వి ఏ సి సి చైర్మన్ డా. రాజలింగు మోతె అడ్వకేట్



**రామకృష్ణాపూర్, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్**

యువత అవినీతిని ప్రశ్నించాలని విజిలెన్స్ అండ్ ఆంటీ కరప్షన్ కౌన్సిల్ ( వి ఏ సి సి )చైర్మన్ డా. రాజలింగు మోతె, అడ్వకేట్ అన్నారు. శుక్రవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలో ఆయన మాట్లాడారు.. సమాజంలో జరిగేఅవినీతి అక్రమాలను యువత ప్రశ్నించాలన్నారు. యువతరం అవినీతిని ప్రశ్నించినప్పుడే దేశం ముందుకు వెళుతుందన్నారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న అవినీతిని గురించి గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదే అని అన్నారు.నిరంతర చైతన్యం, ప్రశ్నించడం ద్వారానే అవినీతిని నిర్మూలించవచ్చని అన్నారు.

# క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు







**మంచిర్యాల టౌన్, జనవరి 12 సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా పాత మంచిర్యాల్ లో తూముల భీమయ్య చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో స్వర్గీయ కోలా చంద్రశేఖర్ గౌడ్- స్వర్గీయ పులి యశ్వంత్ గార్ల స్మారకార్థం పాత మంచిర్యాల్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ యువత ఆటల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని అప్పుడే మానసికంగా, శారీరికంగా దృఢంగా ఉంటారని, యువత క్రీడల పట్ల ఎప్పుడు ఆసక్తిగా ఉండాలని రాబోయే రోజుల్లో అన్ని వసతులతో సరైన క్రీడా ప్రాంగణం నిర్మిస్తామన్నారు. పాత మంచిర్యాలకు సరైన క్రీడా ప్రాంగణం లేదని క్రీడా ప్రాంగణం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**రామకృష్ణాపూర్, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియంకగాంధీ 52 వ జన్మదినం సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో శుక్రవారం నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది, ఇయొక్క కార్యక్రమంలో నాయకులు పలిగిరి కనకరాజు , గండి కుమార్ గౌడ్ , వేల్పుల మల్లేష్ , కన్నూరి రాజేందర్ ,చొప్పదండి నవీన్, రాం సాయి , రవిందర్ , బానేష్ , శ్రీనివాస్ ,దేవేందర్ , ప్రకాష్, మహిళ నాయకురాలు కమల, శారద తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బౌద్ధ దమ్మ మహిళా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ముధోల్ ఎమ్మెల్యే

**భైంసా,జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణం రాహుల్ నగర్ లో శుక్రవారం ప్రజ్ఞా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10 రోజుల బౌద్ధ దమ్మ మహిళ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ గారు ముఖ్య అతిథి అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ్ఞ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని,మహిళలు ఈ 10 రోజుల శిక్షణలో మంచి సంస్కారవంతులుగా తమ కుటుంబాన్ని మంచి మార్గం వైపు ప్రయాణించడానికి కృషి చేయాలని,అలాగే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు దాతలు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అసోసియేట్ అధ్యక్షులు ధర్మాజీ చందనే,లక్ష్మణ్ జాడి,సూర్యదాస్ మహాదే కలిసి ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందించడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేసి వారిని అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారిని ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అనిత బాలాజీ సూత్రావే,బ్యాంకు మేనేజర్ రాజారాం దాసరి,అధ్యక్షులు భీమ్రావు వాగ్మారే, సురేష్ పట్టే రావు, ప్రసాద్ షహనీ పోతన్న, నాగన్న పుండ్లిక్,కదం లక్ష్మణ్,అనురత్ గర్కె,సదానంద్ షహని గౌతమ్,సాయినాథ్,భారతీయ బౌద్ధ మహాసభ కార్యవర్గ సభ్యులు,మహిళలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

**పెంబి, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్:**

దేశంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలపై పెంబి మండల కేంద్రంలో ఎల్ఈడి టీవీ లతో ప్రత్యేక బృందం గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు.వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా పిఎం కిసాన్, ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన, విశ్వ కర్మ పథకం, రైతులకు పంటలకు అవసరమయ్యే యంత్రాలను సబ్సిడీ పై పొందుట, డ్రోన్ యంత్రాలతో డ్రిప్ లతో మందులు జల్లే విధానం గురించి అవగాహనా కల్పించారు.ఇందులో ఫ్యాక్స్ ఇంచార్జి అనుపమ, బ్యాంకు సిబ్బంది,పోస్ట్ మాస్టర్ రాజన్న, సిబ్బంది గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.



# వివేకానందను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**అదిలాబాద్,జనవరి12,సూర్య మేజర్ న్యూస్**

యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నిర్మల్ జిల్లా లో శుక్రవారం రోజు వివేకానంద జయంతిను టీజీ విపి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఆయన



విగ్రహానికి పూలమాలలు వేస్తూ వివేకానంద జయంతిని జరుపుకున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ కొట్టూరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తితో నడవాలని వివేకానందుని ప్రవచనాలు యువతరానికి ఎంతో మేలు చేస్తాయని ప్రతి ఒక్కరూ వాటిని పాటిస్తే జీవితం ప్రశాంతంగా తద్వారా సంఘంలో మంచి వ్యక్తిత్వం గల వాళ్లు గా నిలబడతారని అన్నారు ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణ కన్వీనర్ జుమేరత్ సాయిచరణ్ రిత్విక్ నిర్మల్ పట్టణ కో కన్వీనర్ జాదవ్ మిథున్ గణేష్ అజయ్ యశ్వంత్ రాహుల్ టీజీవిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత కు స్ఫూర్తి స్వామి వివేకానంద

**అదిలాబాద్ ,జనవరి12,సూర్య మేజర్ న్యూస్**

యువత సేవ మార్గం,దేశ భక్తి కలిగి ఉండాలి సామాజిక సేవ కార్యకర్త బ్లూ భీమ్ యూత్ అధ్యక్షుడు గొంటిముక్కుల ప్రేమెందర్



అన్నారు.తలమడుగు మండల కేంద్రములో స్వామీ వివేకానంద 161 జయంతినీ బ్లూ భీమ్, సామాజిక సేవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు.సామాజిక సేవ కార్యకర్త బ్లూ భీమ్ యూత్ అధ్యక్షుడు గొంటిముక్కుల ప్రేమెందర్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ప్రముఖ వ్యక్తి ప్రఖ్యాత ఆధ్యాత్మికుడు యువత కు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద ఈ దేశంలో యువతే ఈ దేశపు భవిష్యత్ యువత బలహీన పడకుండా అకుంఠిత దీక్షతో ముందుకు సాగితే ఏదైనా సాధించే సత్త భారతీయ యువతకు సాధ్యం అవుతుంది చెడు మార్గంలో కాకుండా మంచి మార్గంలో సేవ మార్గం లో దేశం కోసం యువత ముందుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బ్లూ భీమ్ యూత్ అధ్యక్షుడు ప్రేమెందర్ ,ఆనంద్ రెడ్డి, శివమణి అజయ్ మహేష్ విలాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్పీని కలిసిన జిల్లా నాయకురాలు సునీత

**అదిలాబాద్ ,జనవరి12,సూర్య మేజర్ న్యూస్**



ఇటీవల ఎస్పీల బదిలీలో భాగంగా అదిలాబాద్ జిల్లాలో ఎస్పీగా ఉదయ్ కుమార్ రెడ్డి పని చేయగా వారు బదిలీ కావడంతో వారి స్థానంలో నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ అలినీ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కే సునీత రెడ్డి శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు వేదికలు వెలవెల

- జిల్లాలో నిరుపయోగంగా రైతువేదికలు
- మందుబాబులకు అడ్డాలు.. కన్నెత్తి చూడని అధికారులు
- అభాసుపాలవుతున్న రైతు బంధు కమిటీలు
- నూతన ప్రభుత్వం దృష్టి సారించాలని రైతుల వేడుకోలు

**ఆదిలాబాద్ జనవరి 12 సూర్య మేజర్ న్యూస్ :**

రైతుల అభివృద్ధి, సంక్షే మం కోసం ప్రభుత్వం నిర్మించిన రైతు వేదికలు వెలవెల బోతున్నాయి. రైతులతో సమావేశాలను ఏర్పాటు చేస్తూ వారికి పంటల సాగు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్మించిన రైతు వేదికలు నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం








నీరుగారిపోతోంది. రైతు వేదికల నుంచే మండల స్థాయి అధికారులు (ఏఈవో)లు నిత్యం విధులు నిర్వహించాలని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కానీ జిల్లాలో ఏ ఒక్క చోట ఇలాంటి పరిస్థితి కనిపించడమే లేదు. అధికారులు నెలల తరబడి అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఇదే అదునుగా కొందరు మందుబాబులు అడ్డాలుగా మార్చుకొని మద్యం తాగుతూ వీరంగం సృష్టిస్తున్నారు. దీంతో రైతు వేదికల పరిసరాలు మద్యం సీసాలతో దర్శనమిస్తున్నాయి. అయితే చు ట్టూ ప్రహరీ లేకపోవడంతో రక్షణ లేకుండానే పోయిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఏదో అయితే రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వమైనా రైతు వేదికలను వినియోగించాలని రైతులు కోరుతున్నారు.

## 101 క్లస్టర్లలో భవన నిర్మాణాలు

జిల్లా వ్యాప్తంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 101 క్లస్టర్లలో 2020లో రైతువేదిక నిర్మాణాలను చేపట్టింది. 5 వేల మంది రైతులున్న ప్రాంతాలన్నీ ఒక క్లస్టర్ను ప్రాతి పదికగా ఎంపిక చేసి 18 మండలాల్లో నిర్మాణాలు చేపట్టింది. అయితే రైతు వేదికల నిర్మాణాల కంటే ముందే 2018 మార్చిలో జిల్లా వ్యాప్తంగా రైతుబంధు కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జిల్లా, మండల, గ్రామస్థాయిల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు, రైతులే ఉండడంతో వందశాతం ఫలితాలు వస్తాయని అప్పటి ప్రభుత్వం భావించింది. కానీ ఇప్పటి వరకు రైతులకు ఎటువంటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం లేదు.

## నిర్వహణ గాలికి

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రైతువేది కల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. విత్తనాలు సాగుచేసే దగ్గరినుంచి పంటను అమ్ముకునేవరకు రైతువే దికలలో భూసార పరీక్షలు, విత్తనాల ఎంపిక, ఎరువుల వాడకం విధానంతో పాటు ఆయా పంటల సాగుపై మెలకువలు రైతులు తెలుసుకునేందుకు వీటిని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మండల స్థాయిలోని అగ్రికల్చర్ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు సూచనలు చేయాలి. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులతో పాటు రైతుబంధు కమిటీ సభ్యులతో బృందాలను ఏర్పాటు చేసి రైతులను, రైతువేదికల దగ్గరకు వచ్చేలా కృషి చేయాలని ప్రభుత్వ నిబంధనలు వున్నాయి. భూసార పరీక్షలు చేస్తూ పంటల మార్పిడికి రైతులను ప్రోత్సహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. అయితే వ్యవసాయ అధికారులు,రైతు బంధు సమితి సభ్యులు రైతులకు మొఖం కూడా చూపించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతు అవగాహన సదస్సులు నిర్వహించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.ప్రతి రైతువేదికలో ఉండాల్సిన పరికరాలు కూడా అందుబాటులో లేవు. నిర్వహణ గాలికి వదిలివేయడంతో అలం కార ప్రాయంగా రైతు వేదికలు ఊరికి దూరంగా దర్శన మిస్తున్నాయి. అప్పుడప్పుడు మొక్కుబడిగా వ్యవసాయ శాఖ అధికారులు రైతువేదికల దగ్గరకు వెళ్లివస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు.

## రైతు వేదికలకు తాళాలు

రైతులందరూ ఒకేచోట చేరి పంట సాగుపై చర్చించు కునేందుకు వీలుగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మిం చిన రైతువేదికలు ఏళ్ల తరబడి తాళం వేసే కనిపిస్తు న్నాయి. బాధ్యతలు అప్పగించినప్పటి నుంచి సంబంధిత ఏఈవోలు రైతు వేదికల నుంచే విధులు నిర్వహించాలని అప్పటి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కానీ అధికారు లు రైతు వేదికల వైపు కన్నెత్తి చూడడమే లేదు. ఉపాధి హామీ, వ్యవసాయ శాఖ నిధులతో రైతువేదికల నిర్మాణా లు చేపట్టారు. ఒక్కో రైతువేదిక నిర్మాణానికి 24లక్షల రూపాయలు వెచ్చించారు. నేరడిగొండ మండలంలో 11161 వేల మంది రైతులు 32 వేల పైచిలుకు సాగుభూమి ఉంది. దీనికనుగుణంగా 5 వేల మంది రైతులున్న ప్రాంతాలన్నీ ఒక క్లస్టర్గా విభ జించి మండలంలోని వడూర్, కుమారి,తేజాపూర్,కొరటికల్ కె,వాంకిడి, నేరడిగొండ,గ్రామాల్లో రైతువేదికల భవనాలు నిర్మాణాలు చేపట్టారు. అయితే రైతు వేదికల నిర్వహణపై మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. రైతువేదికలకు ప్రతినెలా వస్తున్న కరెంటు బిల్లులు, ప్రతినెలా క్లస్టర్ ఏఈవోలకు రావాల్సిన నిర్వహణ ఖర్చులు కూడా ప్రభుత్వం నుంచి రాలేదు. లక్షల వ్యయంతో నిర్మించిన రైతువే దికల నిర్వహణను కొత్త ప్రభుత్వం పట్టించుకొని వినియోగంలోకి తీసుకరావాలని రైతులు కోరుతున్నారు.

## రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహిస్తున్నాం..ఏడీఏ శ్రీధర్ స్వామి

గత ప్రభుత్వంలో నిర్మించిన రైతు వేదికల నిర్వహణ ఖర్చులు గత సంవత్సరం ఐదు నెలలు వచ్చాయి,కానీ అప్పటి నుండి ఇప్పటి వరకు రాలేదు.కరెంటు బిల్లులు కూడా పెండింగ్లోనే వున్నాయి. రైతులకు అందుబాటులో ఉంటున్నాము. నిర్వహణ కోసం ఎటువంటి గ్రాంట్ విడుదల కాలేదు.రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహిస్తున్నాం.

సూర్య
శనివారం, 13 జనవరి 2024

## రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జన్మదిన వేడుకలు



**మంచిర్యాల టౌన్, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్ అసోసియేషన్ సభ్యులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాకర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ స్వామి వివేకానంద ని యువత ఆదర్శంగా తీసుకోవాలని,వారి యొక్క అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు సాగాలని, స్వామి వివేకానంద దేశం కోసం దేశం కోసం ఎంతో త్యాగం చేశారని కొనియాడారు. స్వామి వివేకానంద జయంతి ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జలి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి ఎం మల్లేశం, డాక్టర్ మూర్తి, వడ్డే రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముడు బిజెపి సొంతం కాదు- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల టౌన్, జనవరి 12,సూర్య మేజర్ న్యూస్:**
అయోధ్యలోని శ్రీరాముడు బిజెపికి సొంతం కాదని, భారతదేశంలోని ప్రతి హిందువుకి శ్రీరాముడు సొంతమే అని మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు అన్నారు. శుక్రవారం మంచిర్యాల ఎమ్మెల్యే తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి మతతత్వ రాజకీయాలు మానుకోవాలని అయోధ్య శ్రీరాముని విషయంలో రాజకీయాలు చేయడం సబబు కాదు అని అన్నారు. భారతదేశంలోని ప్రతి ఒక్క హిందువు కి శ్రీరాముడు ఆరాధ్య దైవం అని, బిజెపి పార్టీ శ్రీరాముని పేరుతో రాజకీయ చేయడం శోచనీయం అని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దేశంలో ఎన్నో శ్రీరామ మందిరాల నిర్మించామని ఏనాడు బిజెపి అలాగా గుడి పేరు చెప్పి రాజకీయాలు చేయలేదు అని అన్నారు. రాబోయే రోజుల్లో భారతదేశ ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం చెప్పి మత శక్తి పార్టీని ఓడిస్తారని అని అన్నారు.

## స్వామి వివేకనంద గారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి - ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జనవరి 12 సూర్య మేజర్ న్యూస్**
స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రం లోని వివేకానంద చౌరస్తాలో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తి యువతరానికి ఎంతో మేలు చేస్తుందని యువత వాటిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యన్న గారి భూమయ్య, రావుల రాంనాథ్, సాదం అరవింద్, భూపతి రెడ్డి, అర్జున్, మార గంగారెడ్డి, తిరుమల చారి, సాగర్, నారాయణ గౌడ్, వెంకటేష్, శ్రావణ్, కార్తిక్, భోజన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై అసెంబ్లీలో గలమెత్తాలని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి వినతి



**నిర్మల్,జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నిర్మల్ జిల్లా 2024వ సంత్సరపు కాలసూచిలను నిర్మల్ శాసనసభ్యులు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తపస్ నాయకులు వ ా ట ె ్ల డ ౦ త ా జాతీయవాదం,బాధ్యతాయుతమైన వృత్తి ధర్మం అనే సిద్ధాంతాలతో పనిచేస్తుందని అన్నారు.అంతేకాకుండా నైతిక విలువలు గల సమాజ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వాటిని తీసుకెళ్లడానికి తపస్ మాధ్యమంగా పనిచేస్తుందని అన్నారు.గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల ఏర్పడినటువంటి విద్యారంగ సమస్యలు,317 జి.వో స్థానికత అంశం,సిపిఎస్ విధానం రద్దు,ఉపాధ్యాయ ఖాళీల నియామకాలు,స్కావెంజర్ల సమస్య తదితర అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలపై అసెంబ్లీలో గలమెత్తలని తపస్ నాయకులు నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.ఇందులో తపస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు జి. రాజేశ్వర్, నాయకులు బొద్దుల అశోక్, శశిరాజ్, ప్రభాకర్,ఆర్.రాజేశ్వర్,అరుణ్,సాయి కృష్ణ,ప్రవీణ్,ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి



**గుడిహత్నూర్,జనవరి 12 మేజర్ సూర్య న్యూస్,**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం స్వదేశీ జాగరన్ మంచ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ అదిలాబాద్ జిల్లా కోకన్వీనర్ నాగుల సతీష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం అందరికీ ఆదర్శమని యువతకు అత్యంత స్ఫూర్తిదాయకమని అన్నారు, భారత దేశ ఔన్నత్యాన్ని సంస్కృతి సాంప్రదాయాల్ని ప్రపంచానికి విస్తరింపజేసిన గొప్ప దార్శనీకుడు స్వామి వివేకానందుడని అన్నారు. కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ సూరజ్ సింగ్ మాట్లాడుతూ వివేకుడు భారతీయ ఆధ్యాత్మిక సందేశాన్ని, సనాతన హిందూ ధర్మాన్ని దేశం నలుమూలలా తన ప్రసంగాల ద్వారా విస్తరింపజేసి జాతి హితం కోసం కృషిచేసిన మహానుభావుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆడే సునీల్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు తరుణ్ గిత్తే, కళాశాల అధ్యాపకులు నాగరాజు,గాజుల శ్రీనివాస్, సి. రాజేశ్వర్, రత్నాకర్, జ్ఞానేశ్వర్, రాజేశ్వర్ మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు




**నేరడిగొండ జనవరి 12 సూర్య మేజర్ న్యూస్**
మండలంలో ఏకల్ అభియాన్ మతాజీ చౌహన్ శ్వేత ఆధ్వర్యంలో నేరడిగొండ గ్రామంలో స్వామి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగాఏకల్ అభియాన్ జిల్లా కార్యాలయ ప్రముక్ ఉడుగుల అభిలాష్ మాట్లాడుతూ, వివేకానంద ఆశయ సాధన ఏకల్ అభియాన్ లక్ష్యం ఏ బాలుడు అయితే పేదరికం కారణంగా బడికి సంస్కారానికి దూరమవుతారో ఆ బాలుడి దగ్గరకి వెళ్లి చక్కని చవుదు సంస్కారం అందించాలి, అపుడే భారత దేశం అన్ని రంగాలలో ముందుంటుందని అన్నారు.స్వామి వివేకానందుని సూక్తి సాధనకే కృషి చేస్తూన ఏకల్ పాఠశాలలు పనిచేస్తున్నాయని సూచించారు. వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు పిల్లలకి స్వామి వివేకానంద భారత మాత సరస్వతి మాత వేషదరణలతో నిర్వహించారు ఈ సందర్భంగా త్రికోవెల నరేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు అలవర్చుకోవాలన్నారు వివేకవంతులు వివేకానందులాగా పరిణతి చెందాలని వివేకానంద సూక్తులు నేర్చువలని బోధనలు అలవర్చుకొని అనుకున్న లక్ష్యాలను సాధించుకోవలన్నారు ఈ కార్యక్రమంలో ఆడే ధనరాజ్ నాయక్,చౌహన్ సాయి గణేష్,సోలంకి సాయికిరణ్, సోలంకి సుశీల,రితబాయ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం, 13 జనవరి 2024

# స్వామి వివేకనంద స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

## - ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ జనవరి 12 సూర్య మేజర్ న్యూస్**

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రం లోని వివేకానంద చౌరస్తాలో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తి యువతరానికి ఎంతో మేలు చేస్తుందని యువత వాటిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యన్న గారి భూమయ్య, రావుల రాంనాథ్, సాదం అరవింద్, భూపతి రెడ్డి, అర్జున్, మార గంగారెడ్డి, తిరుమల చారి, సాగర్, నారాయణ గౌడ్, వెంకటేష్, శ్రావణ్, కార్తిక్, భోజన్న, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిజియా బాయి జయంతి

**చింతలమానేపల్లి,జనవరి 11, సూర్య మేజర్ న్యూస్**



చత్రపతి శివాజీ వీరమాత జిజియా బాయి జయంతి వేడుకలను మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అరేకులస్తులు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ, హిందూ స్వరాజ్య స్థాపనకు యువ శివాజీని ప్రోత్సహించి 200 సంవత్సరాల హిందూ మరాఠా సామ్రాజ్యానికి రాజమాత అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అరేకులస్తులు దుబ్బుల నానాయ్య, టొంబ్రే శ్రీనివాస్, దుబ్బుల వెంకయ్య, చౌదరి రాజన్న, కొంపరి సాయికిరణ్, పుంజారి సతీష్, లాట్కరి శంకర్ చౌదరి హరి, చౌదరి చంద్రశేఖర్ పుంజారి శ్రీమన్నారాయణ చాప్లే అంజన్న, చౌదరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శిశుమందిర్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**భైంసా,జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ సుభద్రనిలయం పులేనగర్ పాఠశాలలో శుక్రవారం స్వామి వివేకానంద 161వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు బండేల దేవేందర్ మాట్లాడుతూ భారత యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ కుమార్ స్వామి వివేకానంద జీవిత చరిత్ర,ఆయన జీవితంలో జరిగిన ఘటనల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంగ్లీష్ మీడియం ఇన్చార్జి సట్ల పోతన్న,పాఠశాల ఉపాధ్యాయులు శంకర్,తివారి, శిరోమని,అవదూత్,మాతాజీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# శబరిమలై బయల్దేరిన అయ్యప్ప స్వాములు

**ముధోల్: 12జనవరి,సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన ముధోల్ లో ని అయ్యప్ప స్వాములు శుక్ర వారం శబరిమలై ప్రత్యేక వాహనాలు తరలి వెళ్లారు. ఈ సంద ర్భంగా గురుస్వామి పోతన్న యాదవ్ ఆధ్వర్యంలో అయ్య ప్ప స్వాములకు ఇరుముడి క డుతూ స్వామియే శరణమ య్యప్ప ఉంటూ నామస్మరణ చేస్తూ నృత్యాలను చేశారు. 41 రోజుల పాటు ఎంతో కటోర నియమాలతో దీక్షా కాలం ముగించుకుని కేరళలోని అయ్యప్ప స్వామిని దర్శించుకు నేందుకు ప్రత్యేక వాహనాలు బయలుదేరారు. బయలుదేరిన వారిలో గురుస్వాములు పోత న్న యాదవ్,అనిల్ యాద వ్,సతీష్,శ్రీనివాస్, బాబు స్వాములు వెళ్లారు దీంతో గ్రామ స్తులు మంగళహారతులతో ఘనంగా సాగనంపారు.

# అనారోగ్యంతో హోంగార్డు మృతి

**చింతలమానేపల్లి జనవరి 11, సూర్య మేజర్ న్యూస్**



కాగజ్ నగర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ హోంగార్డు శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందాడు. చింతలమానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన అల్లూరి పోశం (43) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ స్వగ్రామంలో మృతి చెందాడు. మృతి చెందిన హోంగార్డుకు ఒక కుమారుడు కూతురు ఉన్నారు. కాగజ్ నగర్ డిఎస్పి కరుణాకర్, కాగజ్ నగర్ టౌన్ సిఐ బుద్దే స్వామి హోంగార్డ్స్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, కౌటాల సిఐ సాదిక్ పాషాలు హోంగార్డ్ కుటుంబానికి 20వేల హార్దిక సాయాన్ని అందజేశారు.

# అసత్య ఆరోపణలు చేసిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

**ఇచ్చోడ జనవరి 12 సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జనగాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్న డాక్టర్ వస్కుల శ్రీనివాస్ పై వాస్తవాలను దాచి అసత్య ఆరోపణలతో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ కమిషనర్‌కు తప్పుడు నివేదిక సమర్పించిన ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తను ఒక అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాబట్టి ఉద్యోగుల యొక్క హక్కులపై ప్రశ్నించడం వలన ప్రిన్సిపాల్ , జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి వ్యక్తిగత కక్ష పెంచుకొని డాక్టర్ వస్కుల శ్రీనివాస్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇంతకుముందు కూడా ఇదే ప్రిన్సిపాల్ డాక్టర్ వసుకుల శ్రీనివాస్ పై వ్యక్తిగత కక్ష పెంచుకొని ఆరోపణలు చేయగా,అప్పటి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ కమిషనర్ అయినా సయ్యద్ ఉమర్ జలీల్, విచారణ జరిపి ప్రిన్సిపాల్ చేసిన అసత్య ఆరోపణలని తేల్చి, డాక్టర్ వస్కుల శ్రీనివాస్‌కి అదే కళాశాలలో కొనసాగేటట్లు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ విధంగా వ్యక్తిగత కక్ష పెంచుకున్న ప్రిన్సిపాల్ జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి పై చర్యలు తీసుకోవాలని జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ అదిలాబాద్ జిల్లా కమిటీ నిరసన తెలియజేయడం జరిగింది. ఇందులో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు చట్ల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి యాల్ల ఉపేందర్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కొండ గోవర్ధన్, కోశాధికారి పిన్నం వార్ ప్రవీణ్ కుమార్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు చొక్కాల రాజేందర్, రాష్ట్ర కౌన్సిలర్ తాళ్ల నరసయ్య జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తులతో అప్రమత్తంగా ఉండాలి

**ఇంద్రవెల్లి జనవరి 12 సూర్య మేజర్ న్యూస్ :**

సైబర్ నేరాలతో గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంద్రవెల్లి ఎస్ఐ డి సునీల్ సూచించారు. శుక్రవారం మండలంలోని బొడ్డి గూడ గ్రామంలో సందర్శించి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సోషల్ మీడియా నుంచి చొరబడే సైబర్ నేరగాళ్ళు సెల్‌నంబర్‌ను హ్యాక్‌చేసి సెల్‌ఫోన్‌లో ఉన్న సమాచారాన్ని సేకరించి నేరానికి పాల్పడతారన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్‌లు వాడేవారు చాలా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అతి జాగ్రత్తగా సెల్‌ఫోన్ వినియోగించాలని సూచించారు. యువత చెడు మార్గాలకు వెళ్లకుండా మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వారి వెంట ఇందువెల్లి ఏఎస్ఐ కే.భీం రావ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

## -భగత్ సింగ్, అన్న భావు సాఠే విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



**ముధోల్, జనవరి12 ,సూర్య మేజర్ న్యూస్**

స్వామి వివేకానంద 162 జయంతిని ముధోల్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, హిందువాహిని కార్యకర్తలు ప్రజా, యువజన సంఘాల నేతలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముధోల్ లోని వివేకానంద చౌక్ లో స్వామీ వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన జీవిత చరిత్రను తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానంద ఆదర్శమన్నారు. వివేకానందుడు పాటించిన జీవనశైలిని నేటి తరం ఆచరిస్తోందన్నారు. దేశ సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ తన ఉపన్యాసంతో యావత దేశాన్ని మేలుకొల్పారన్నారు. అంతకముందు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని తానూర్ రోడ్డు భగత్ సింగ్ చౌక్ వద్ద భగత్ సింగ్ విగ్రహ ఏర్పాటుకు హిందు వాహిని, బీజేపీ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. అనంతరం భట్టిగల్లీలో సాహిత్య సామ్రాట్, కవి రచయిత అన్నభావు సాఠే విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల బీజేపీ అధ్యక్షుడు కోరి పోతన్న, ఉప సర్పంచ్ సంజీవ్, ఎంపీటీసీ భూమేష్ దేవోజి, నాయకులు తాటివార్ రమేష్, ధర్మపురి శ్రీనివాస్, సప్పటోళ్ల పోతన్న, ధర్మపురి సుదర్శన్, సోమనాథ్ పటేల్, మాజీ ఉపసర్పంచ్ మోహన్ యాదవ్, సంగోళ్ల పోతన్న, హిందువాహిని నాయకులు రాంకి, సాయి, కార్యకర్తలు, అన్నభావు సాఠే సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

## - బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న

**ముధోల్, జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**



యువతస్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని భార తీయజనతా పార్టీ మండల అధ్యక్షులు కోరి పోతన్న అన్నారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చికాగో వేదికగా భారతదేశ సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. నేటి ఆధునిక సమాజంలో అనేక సమస్యలు ఎదురవు తున్నప్పటికీ యువత స్వామి వివేకానంద చెప్పిన సూక్తులను అనుసరించి విజయాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఇంఛార్జి తాటివార్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ దశరత్, నాయకులు ధర్మపూరి సుదర్శన్, సోమేశ్ పటేల్, ధర్మపూరి శ్రీనివాస్, సప్పటోల్ల పోతన్న, అనిల్, హిందువాని కార్యకర్తలు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిశుమందిర్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**ముధోల్, జనవరి12,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివేకానందుని చిత్ర పటానికి పూజలు చేసి జ్యోతిని వెలిగించారు. ప్రధానాచార్యులు సారథి రాజు స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువకుల చేతిలోనే ఉందని అలాంటి యువత చెడు అలవాట్లకు దగ్గరవుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**బెజ్జూర్ ,జనవరి12 ,సూర్య మేజర్ న్యూస్**

బెజ్జూర్ మండల కేంద్రంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అలంకరించారు. అంతరం ధర్మం కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. వివేకానందుని ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మెశ్రం రాజారాం,సామల తిరుపతి,సిడం సంతోష్,గూడ రాకేష్,అన్నారం తిరుపతి,బెనికి శ్యాంసుందర్,జంగిటి సునీల్,పెద్దల కలంగిరి,సద్మేక మల్లయ్య,మెరుగు సందీప్,గేడం శంకర్,గేడం మల్లేష్,మహేందర్,మహేష్ పాల్గొన్నారు.



# కుబీర్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**కుబీర్,జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలోని చౌరస్తాలో స్వామి వివేకానంద 161వ జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్యాట లక్ష్మణ్,వడ్నం నాగేష్ వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి వివేకానందుని అడుగుజాడలో నడిచి అందరికి ఆదర్శంగా నిలువాలని అన్నారు. అనంతరం సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుభీర్ మండల చైర్మేన్ సాప పండరి మాట్లాడుతు యువత ప్రశ్నించే తత్వాన్ని అవార్చుకోవాలని,వివేకానందుడు చెప్పినట్టు "బలమే జీవనము-బలహీనతయే మరణము"అనే మాటను గుర్తుంచుకోని,స్వామి వివేకానందుని లాగా సన్మార్గంలో నడిచి ఆదర్శప్రాయమైన జీవితం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షులు ప్యాట సతీష్ ,సభ్యులు రవికాంత్,రవి, కుబీర్ గ్రామ సర్పంచ్ మీరా విజయ్ కుమార్, నాయకులు బోయిడి విఠల్,బంక బాబు,ఎన్నిల అనిల్,పి.గంగాధర్,ఏ.దత్తాత్రి,పుప్పాల పీరాజి,వి.దత్తాత్రి,ఆర్.సంతోష్,నికిల్,వివిధ యువజన సంఘాల సభ్యులు పాల్గోన్నారు.



# నస్పూర్ మున్సిపల్ లో నెగ్గిన అవిశ్వాసం

**శ్రీరాంపూర్, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపెల్లి ప్రభాకర్ పై శుక్రవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో ప్రిసీడింగ్ అధికారి, మంచిర్యాల ఆర్డీవో రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది, కలెక్టర్ సంతోష్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ రమేష్ తో కలిసి కౌన్సిల్ హాల్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు శిబిరం నుండి నేరుగా బస్సులో సమావేశానికి వచ్చారు, 25 మంది కౌన్సిలర్లను 17 మంది కాంగ్రెస్ పార్టీ, ఇద్దరు సిపిఐ కౌన్సిలర్ ల తో కలిపి మొత్తం 19 మంది సభ్యులు హాజరయ్యారు. అవిశ్వాస తీర్మానం కోసం సమ్మతం తెలిపేందుకు చేతులెత్తడం ద్వారా ఓటింగ్ నిర్వహించారు. 19మంది కౌన్సిలర్ లు సమ్మతం తెలిపారు. అవిశ్వాస తీర్మానం నెగ్గడానికి మొత్తం సభ్యులలో 2/3 అవసరమైన మెజార్టీ 17 మంది సభ్యులు కాగా 19 మంది సభ్యులు ఓటింగ్ బలపరచినందున ఈసంపెల్లి ప్రభాకర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినదని ప్రిసీడింగ్ ఆఫీసర్, రెవిన్యూ డివిజనల్ అధికారి ప్రకటించారు.



# కేకే 5 గని కార్మికుల సమస్యలు పరిష్కరించండి

## -బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్



**మందమర్రి టౌన్, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిలో కాలపరిమితి దాటడంతో పని చేయని ఎస్డిఎల్ యంత్రాలతో ఆపరేటర్స్ కు ఇబ్బందిగా మారిందని, కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కేకే 5 గని మేనేజర్ భూ శంకరయ్యకు శుక్రవారం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ మాట్లాడుతూ కాలపరిమితి దాటిన ఎస్డిఎల్ యంత్రాల మూలంగా బొగ్గు ఉత్పత్తికి తరచూ అంతరాయం కలగడమే కాకుండా ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త యంత్రాలను ప్రారంభించి కార్మికుల ఇబ్బందులు తీర్చాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్డిఎల్ ఆపరేటర్లుగా యాక్టింగ్ చేస్తున్న వారికి ప్రమోషన్లు కల్పించాలని, గనిలో కొత్త రూల్ బోల్ట్ తీసుకురావాలని కోరారు. పంచముఖి ఆలయ ఏరియాలోని గనుల వృత్తి శిక్షణ కేంద్రం నుండి కేకే 5 గని వరకు రోడ్డు గుంతలతో అధ్వానంగా మారిందని, రహదారిపై తాత్కాలిక మరమ్మతులు కాకుండా నూతన రోడ్డు వేయాలని కోరుతూ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ కమిటీ నాయకులు గాండ్ల సంపత్, ప్రేమ్ లాల్, సట్టా కొండయ్య, మేకల సంతు, నరేందర్, జువ్వాజి శ్రీనివాస్, గడ్డం సంతోష్, గుమ్మడి సంపత్, బి కుమార్, రాంబాబు, బుర్ర రాజయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సైబర్ సెక్యూరిటీ పై అవగాహన సదస్సు



**మందమర్రి టౌన్, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్.**

సైబర్ మోసాలకు గురికాకుండా మందమర్రి ఏరియా అధికారులు ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని జాతీయ సైబర్ సెక్యూరిటీ పై అవగాహన సదస్సులో కార్పొరేట్ డిజిఎం (ఐ.టి) శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం మందమర్రి జీఎం కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేట్ డిజిఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతాలు ఏటీఎం పిన్ ఓటిపి నంబర్లు చెప్పవద్దని సూచించారు. మినిస్ట్రీ ఆఫ్ కోల్ మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు సైబర్ మోసాలను అరికట్టేందుకు జాతీయ సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని గనుల హెచ్ ఓడిలు, ఏజెంట్లు, మేనేజర్లు, పిఓలు, పాల్గొన్నారు.

# అడవి కుక్కల దాడి నుండి జింకను రక్షించిన గ్రామస్తులు

**పెంబి జనవరి12, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలోని నాగాపూర్ అటవీ ప్రాంతంలో అడవి కుక్కలు జింక పై దాడి చేయడానికి వెంబడించగా ఆ దుప్పి నాగాపూర్ గ్రామంలోకి పరుగులతో వచ్చింది. అది గమనించిన స్థానికులు కుక్కలను తరిమి జింకను వాటి భారీ నుండి రక్షించారు. అనంతరం అటవీ శాఖ అధికారులకు గ్రామ సర్పంచ్ సమాచారం ఇవ్వగా స్పందించిదినా ఖానాపూర్ రేంజ్ ఆఫీసర్ వినాయక్



సిబ్బందిని పంపించి జింక ను ఆసుపత్రికి తరలించారు. జింక వెనుక కాలుకి చిన్న గాయం అయినందున జింకకు చికిత్స అందించి అటవీ ప్రాంతాల్లో వదిలేస్తామని అటవీ అధికారులు తెలిపారు. జింక ప్రాణాలు కాపాడిన గ్రామస్తులను బీట్ అధికారి శ్రీలత అభినందించారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు

## జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపిక

**నిర్మల్ జనవరి 12, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని,అందులో పాల్గొనేలా.




ప్రోత్సాహకాలను అందించాలని పాఠశాల నిర్వాహకులు స్థానిక ఆదర్శనగర్లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి టెన్నిస్బల్ క్రికెట్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. క్రీడల్లో లభించే లాభాలు మరే ఇతర అంశాల్లో సాధ్యం కాదని చెప్పారు. క్రీడల ద్వారా కలిగే విశిష్ట లాభాలవలన పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులను వివిధ పోటీలకు ఎంపిక చేయడమే కాకుండా అందులో విజయాన్ని సునాయాసంగా అందుకోవడానికై ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని చెప్పారు.ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభను కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ వారు నిర్వహించిటువంటి రాష్ట్ర స్థాయి పోటీలో పాఠశాలకు చెందినటువంటి సాయివిపుల్, 7వ తరగతి, రామక్రిష్ణ చారి, 7వ తరగతి, హసిఉద్దీన్, 7వ తరగతి, అనిరుద్, 7వ తరగతి, శ్రేయంక్, 6వ తరగతి మరియు హర్షిత్, 6వ తరగతి అత్యుత్తమ ప్రతిభను కనబర్చి త్వరలో ఉత్తరఖాండ్ నిర్వహింపబడే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనారని హర్షం వ్యక్తం చేశారు.అత్యధిక స్థాయిలో ఎంపికైన సందర్భంగా మరియు చక్కటి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన విజేతలకు పుష్పగుచ్చాలతో పాటు ధృవీకరణ పత్రాలను అందజేసి జాతీయ స్థాయిలోను ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం

**మందమర్రి టౌన్, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థులందరూ స్వామి వివేకనందను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ టి ఉషారాణి అన్నారు. శుక్రవారం మందమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ టి ఉషారాణి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉషారాణి మాట్లాడుతూ ఆధునిక యుగ ఆధ్యాత్మికవేత్త, యువతకు ప్రేరణ నిచ్చే సూక్తులు, స్ఫూర్తి వంతమైన సందేశాలను ఇచ్చిన స్వామి వివేకానందుని జన్మదినం రోజున జాతీయ యువజన దినోత్సవంగా కేంద్రం ప్రకటించిందని, యువత సమాజానికి చేస్తున్న కృషిని గుర్తించే రోజు అని అన్నారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ ఎం రామయ్య , కే చంద్రకళ, పి రాజమల్లు, కే జగన్మోహన్, ఇ ప్రభాకర్, ఎస్ మహేష్, ఏం కోటేశ్వర్, బి ప్రదీప్, ఎస్ బానేష్, యు శ్రీకాంత్, ఎండి వజీర్, పి అనిత, కే నరసింహ, విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం, 13 జనవరి 2024

# ఆదివాసుల అభ్యున్నతికి కృషి చేస్తా

## ఎంఎల్ఏ డా.పాల్వాయి హరీష్ బాబు

**బెజ్జూర్,జనవరి12,సూర్య మేజర్ న్యూస్**

బెజ్జూర్ మండలంలోని కుంటలమానేపల్లి గ్రామంలో గత 22 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా నిర్వహిస్తున్న కొమరం భీం స్మారక వాలీబాల్ మరియు కబడ్డీ ఆటల పోటీలను ఎంఎల్ఏ డా.పాల్వాయి



హరీష్ బాబు శుక్రవారం ప్రారంభించారు.ముందుగా ఇట్టి కార్యక్రమానికి వస్తున్న ఎంఎల్ఏను గ్రామస్తులు భాజా భజంత్రీలతో ఎదుర్కొని ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎంఎల్ఏ గ్రామంలోని హనుమాన్ విగ్రహాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.నూతన గ్రామ



పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ ప్రసంగించారు.ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసీల అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని,మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రతిపాదనలను పంపించాలని కోరారు.ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఎంఎల్ఏ దృష్టికి తీసుకువచ్చారు.దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఎల్ఏ వారికి హామీ ఇచ్చారు.అనంతరం తుమ్మలగూడ గ్రామంలో వికసిత్ భారత్ కార్యక్రమంలో ఎంఎల్ఏ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను విరివిగా ప్రజలు వినియోగించుకోవాలని తద్వారా ఉపాధి పొందాలని సూచించారు.అనంతరం వ్యవసాయ డ్రోన్ల సహకారంతో పంటలపై క్రిమిసంహారక మందుల పిచికారి విధానాన్ని అధికారులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎలగడప గ్రామంలో ఇంటింటికి రాములోరి అక్షింతల పంపిణీ



**కడెం,జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఎలగడప గ్రామంలో రాములోరి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎలగడప గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డీజే చెప్పుల్లతో గ్రామంలోని మహిళలు మంగళహారతులతో ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలను ఇంటింటికి పంచి పెట్టారు. అయోధ్య రాముని అక్షింతల పంపిణీ కార్యక్రమంతో ఎలగడప గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విట్టోలి తాండలో క్రికెట్ పోటీలు

**ముధోల్, జనవరి12,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలంలోని విట్టోలి తాండలోని తమ పూర్వీకులు జ్ఞాపకార్థం శుక్రవారం సంత్ సేవాలాల్ మహరాజ్ క్రికెట్, కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. నిర్వాహకులు జె. అవినాష్, సాయినాథ్ మాట్లాడుతూ.. క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు రూ. 20001, ద్వితీయ బహుమతి రూ10001, అదేవిధంగా కబడ్డీలో గెలుపొందిన జట్టుకు రూ.10001, ద్వితీయ బహుమతి రూ. 5001 లు అందజేస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు 8688841838, 8143224100 లో సంప్రదించాలని కోరారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి-నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



**భైంసా,జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముధోల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల పూర్వ జేఏసీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వము ఉద్యమకారులను సంక్షేమ పథకాలలో భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఉద్యమకారుల కొరకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఉద్యమకారుల గుర్తింపు ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా ఇంటెలిజెన్స్ రిపోర్ట్ ఆధారంగా గుర్తించాలని కోరారు.అనంతరం ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి నారాయణరావు పటేల్ ను కలిసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించవలసిందిగా కోరారు. అంతేకాకుండా రానున్న స్థానిక ఎన్నికలలో అన్ని పార్టీలు ఉద్యమకారులకు సహకరించి పోటీకి అవకాశాలు కల్పించాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు శాశ్వతంగా ఉండడానికి ముధోల్ నియోజకవర్గం స్థాయిలో ఉద్యమ చరిత్రను గ్రంథస్థం చేయడానికి ప్రముఖ కవి జాదవ్ పుండలిక్ రావు పటేల్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశామని, ఉద్యమంలో పాల్గొన్నవారు ఉద్యమ వివరాలతో పుండలిక్ రావు గారిని సంప్రదించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు చాకేటి లస్మన్న,రోళ్ల రమేష్, కొట్టె హన్మండ్లు,రమేష్ గౌడ్,ఆంజనేయులు,పుప్పాల పిరాజి,నిమ్మసురేష్,పుండలిక్ రావు,తోట రాము,పండిత్ జాదవ్,101 రోజులు నిరాహార దీక్ష చేసిన భోసి గ్రామస్తులు రాఘవులు,కిష్టయ్య,శంకర్, రామ్ నాథ్,శిఖరప్ప,యశ్వంత్ బన్సోడే,సాయిసందీప్, ప్రశాంత్,పురుషోత్తం,భోజన్న,కళ్యాణ్,విజయ్,దిగంబర్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యాప్రయత్నం కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**బెజ్జూర్,జనవరి12,సూర్య మేజర్ న్యూస్**

బెజ్జూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 లో హత్య చేయడానికి ప్రయత్నించిన ఘటనలో మొగవెల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గల ఇప్పల గూడ గ్రామానికి చెందిన తోగరం పరదేశి అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ పంపారు.పోలీసుల విచారణ అనంతరం సాక్ష్యాదారాలతో ఛార్జిషీట్ దాఖలు చేయడంతో కోర్టు కేసులో పోలీసులు సాక్ష్యులను ప్రవేశపెట్టారు.ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసాద్ ప్రవేశపెట్టిన సాక్షుల విచారణ అనంతరం కేసు పూర్వపరాలను పరిశీలించిన అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి యువరాజు నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష,సెక్షన్ 307 ఐపీసీ కింద రూ.3000/- జరిమానా విధించినట్లు ఎస్.ఐ విక్రమ్ శుక్రవారం తెలిపారు.

## వాగు పై వంతెన లేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు -రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు



**సిరికొండ జనవరి 12 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రం నుండి తుమ్మల పాడ్ గ్రామానికి వెళ్లే మార్గంలో వాగుపై వంతెన లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ఏ చిన్న వర్షం కురిస్తే చాలు వాగు ఉదృతతో దాట లేక గ్రామస్తులు,తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.అలాంటప్పుడు ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.ఆయాగ్రామస్తులు అప్పటి ఎమ్మెల్యే తోపాటు అధికారుల వద్ద ఎంత మొర పెట్టుకున్న,పట్టించుకోకుండా వ్యవహరించారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ళు గడుస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు, విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే చాలా కష్టంగా ఉందని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు కలవట్లు నిర్మించాలని గ్రామస్తులు కోరారు.

సూర్య



## జిల్లా వ్యాప్తంగా ఉన్న బెల్ట్ షాపులను వెంటనే పూర్తిగా తొలగించాలి..మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి

**ఆదిలాబాద్ జనవరి 12 సూర్య మేజర్ న్యూస్**



జిల్లా వ్యాప్తంగా గ్రామాల తోపాటు పట్టణంలో ఇష్టారీతిన నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని, బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మహిళలతో కలిసి ఆదిలాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ హేమశ్రీ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో ఉన్న తెరాస ప్రభుత్వం రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం కోసం ప్రజల్ని మద్యానికి బానిసలను చేసి,వారి జీవితాలను నాశనం చేసిందని ఆరోపించారు,ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు అధికారం లోకి వస్తే బెల్ట్ షాపులను పూర్తిగా తొలగిస్తామని హామి ఇచ్చిందని గుర్తు చేశారు.అధికారం లోకి వచ్చిన నెలరోజుల్లో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించినట్టుగానే,బెల్ట్ షాపులను పూర్తిగా తొలగించి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆమే కోరారు.ఆమె వెంట నాయకులు పార్టీ నాయకురాలు సరిత,పలువురు మహిళలు ఉన్నారు.

## బజార్ హత్నూర్ భక్తులకు అయోధ్య రామయ్య ఆహ్వానం.

**బజార్ హత్నూర్,జనవరి 12,సూర్య మేజర్ న్యూస్:**

బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన ముగ్గురు రామభక్తులకు అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంనకు రమ్మని ప్రత్యేక ఆహ్వానం గురువారం అందింది.రామాలయ



ప్రారంభానికి అయోధ్యా తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి నుండి ప్రత్యేక ఆహ్వానాన్ని అందుకున్న బజార్హత్నూర్ రామ భక్తులలో బొజ్జవార్ సంతోష్ ( కర సేవక్),బొజ్జ వార్ వీరనందయ్య ( విరేష్ ), వి.పండరిలు రామమందిరం నిర్మాణం కోసం బజార్ హత్నూర్ నుండి అయోధ్యా వరకు పాదయాత్ర చేశారు.ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములకు ఆహ్వానాలు అందడం ప్రతేకం. ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 18 మందికి ఆహ్వానాలు అందగా అందులో ముగ్గురు బజార్ హత్నూర్ వాసులకు దక్కింది.ఈ మేరకు పలువురు బజార్ హత్నూర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన బీజెపి నాయకులు

**అదిలాబాద్ జనవరి 12 సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ జిల్లా నూతన ఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ గౌస్ ఆలంను శుక్రవారం బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు,మాజీ జిల్ల పరిషత్ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి,పార్టీ నాయకులు విజయ్ గంధేవార్,శివయ్య ముదిరాజ్,సతీష్ రెడ్డి,హరికాంత్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం అందజేసారు.ఈ సందర్భంగా వారు జిల్లా వ్యాప్తంగా ఉన్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని వినతి పత్రం కూడా అందజేశారు.వారి వెంట పార్టీ నాయకులు, ఉన్నారు



## బోథ్ మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి అసిస్టెంట్ కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేసిన స్థానికులు

**బోథ్ జనవరి 12 సూర్య మేజర్ న్యూస్,**



బోథ్ మండలకేంద్రంలో నెలకొన్న సమస్యలను దృష్టి పెట్టి పరిష్కరించాలని కోరుతూ స్థానిక నాయకులు,శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ కుష్బూ గుప్తకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలకేంద్రంలో నూతన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నిర్మాణం పూర్తైన ప్రారంభం కాకా పోవడం వల్ల ప్రభుత్వ సొమ్ము వృధా అవుతుందన్నారు.అలాగే లక్షల రూపాయల వేలం పలుకుతున్న తై బజార్ వార సంతలో ఎలాంటి కనీస వసతులు కల్పించక పోవడం, ఎంతో దూర ప్రాంతం నుండి వచ్చే జనాలు తాగు నీటి వసతి, మూత్ర శాలలు లేక అనేక ఇబ్బందులు ఎదురుకొంటున్నారని సూచించారు. పశువులు కూడా వార సంతలో తిరిగి జనాలను భయాందోళనలకు గురి చేస్తున్నాయని సూచించారు.స్థానికంగా సీసీ కెమెరా లు కూడా ఏర్పాటు చేయాలని, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.వినతి పత్రం అందజేసిన వారిలో జక్కుల వెంకటేష్, షేక్ ఆబుద్ షేక్ నాసర్ అహ్మద్,సళ్ళ రవి, గడ్డల నారాయణ,స్థానికులు ఉన్నారు.

## ప్రిన్సిపాల్ వైఖరికి నిరసనగా సమ్మెకు దిగిన ప్రభుత్వ అధ్యాపకులు

**భైంసా,జనవరి 12,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జుఫిషియా సుల్తానా తమను




ఆకారణంగా అసభ్య పదజాలంతో దూషిస్తూ అవమానపరుస్తోందని,మానసిక వేదింపులకు గురి చేస్తోందని ఆరోపిస్తూ లెక్చరర్లు శుక్రవారం ముకుమ్మడిగా విధులను బహిష్కరించి ఆందోళనకు దిగారు. ప్రిన్సిపాల్ వేదింపుల నుంచి విముక్తి కల్పించి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు.అనంతరం కళాశాల ప్రాంగణంలో బైఠాయించి సమ్మెకు దిగారు.ఈ సందర్భంగా లెక్చరర్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రిన్సిపల్ జుఫిషియా సుల్తానా వేధింపులు రోజురోజుకు అధికమవుతున్నాయని వెల్లడించారు.అంతేకకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ తమను ఆకారణంగా ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు.విద్యార్థుల ముందు తమను దుర్భాషలాడుతూ అవమాన పరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.కనీస గౌరవ మర్యాదలు ఇవ్వకుండా అవమాన పరుస్తున్నారని అన్నారు.ఉర్దూ,తెలుగు,మరాఠి మీడియం లకు చెందిన లెక్చరర్లను,ఒకేషనల్ లెక్చరర్ లను విడదీసి వేరు చేస్తూ కలువనీయకుండా లెక్చరర్ల మధ్య అంతరాలు పెంచేలా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. సంబంధిత అంశాలన్నింటి ఇదివరకే విద్యాశాఖ కమీషనర్, ఆర్జేడీ,డీఐఈవోలకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసినట్లుగా వెల్లడించారు.వారి నుండి ఎలాంటి స్పందన కనిపించకపోవడంతో, ప్రిన్సిపాల్ వేదింపులు పాల లేక తప్పనిసరి పరిస్థితుల్లో తాము విధులను బహిష్కరించాల్సి వచ్చిందని పెర్కొన్నారు.ఉన్నతాధికారులు ఇకనైనా కళాశాలను సందర్శించి తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అప్పటి వరకు తాము విధులకు హాజరు కాబోమని స్పష్టం చేశారు.

### కళాశాల ప్రిన్సిపాల్ వివరణ:

ఈ విషయంపై ప్రిన్సిపాల్ జుఫిషియా సుల్తానాను విలేకరులు వివరణ కొరగా విధుల నిర్వహణ పట్ల తాను నిబద్ధతగా వ్యవహరిస్తుండటంతో గిట్టని లెక్చరర్లు ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.సమయ పాలన,సెలబస్ పూర్తి చేయడం,విద్యార్థుల హాజరు విషయంలో తాను కఠినంగా వ్యవహరిస్తుండటంతో తప్పుడు ఆరోపణలు చేస్తూన్నారని విమర్శించారు.తీరు మార్చుకోవాలని లెక్చరర్లను ఆదేశిస్తుండటంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు.

## పాఠశాలలో ముగ్గుల పోటీలు

**రామకృష్ణాపూర్, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సెయింట్ జాన్స్ హైస్కూల్లో శుక్రవారం స్థానిక మహిళలకు ముందస్తు సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతిని పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి బహుమతి బి.స్వర్ణలత, రెండవ బహుమతి ప్రశాంతి, మూడవ బహుమతి సిహెచ్. రాజమణి గెలుపొందారు, ప్రతిభ చాటిన మొదటి ముగ్గురితో పాటు మరో ఇద్దరికి కన్సోలేషన్ బహుమతులు అందించారు. అలాగే పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ మెమొంటో అందచేశారు. పాఠశాల డైరెక్టర్ పొన్నాల వినయ్, ప్రిన్సిపాల్ పొన్నాల సుమన్, జిల్లా పర్యావరణ విద్య సమన్వయ అధికారి గుండేటి యోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు

**నిర్మల్ జనవరి 12, సూర్య మేజర్ న్యూస్**

చెరువులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో ఆయన శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. చెరువుల పరిరక్షణ కమిటీలో అడిషనల్ ఎస్పీ, ఆర్డీవో, ఇరిగేషన్ ఈఈ, సర్వేల్యాండ్స్ ఏడీ.మున్సిపల్ కమిషనర్లు ఉంటారని తెలిపారు.కమిటీ సభ్యులు చెరువులను పరిశీలించి వాటి ఎఫ్టిఎల్,సర్వే నెంబర్లను గుర్తించి నివేదిక ఇస్తామన్నారు.

## కాంగ్రెస్ నిర్ణయాన్ని ఖండించిన బిజెపి నాయకుడు

**నిర్మల్ జనవరి 12, సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 22న అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపనకు హాజరుకాబోమని కాంగ్రెస్ ప్రకటించడాన్ని ఖండిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు, పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి రావుల రాంనాథ్ అన్నారు. ఆయన శుక్రవారం జిల్లాకేంద్రంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఆది నుంచి హిందూ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ మైనారిటీ ఓటు బ్యాంకు రాజకీయాలను ప్రోత్సహిస్తుందన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతోందన్నారు.

## పిఓడబ్ల్యు ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో క్రీడల పోటీలు

**నిర్మల్ జనవరి 12, సూర్య మేజర్ న్యూస్**

సంక్రాంతి పండగ సందర్భంగ జిల్లా కేంద్రంలో గల సోఫి నగర్ లో శుక్రవారం,రోజున ప్రగతిశీల మహిళా సంఘం. పి ఓ డబ్ల్యు ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు క్రీడలు, నిర్వహించడం జరిగింది ముగ్గుల పోటీలో మొదటి బహుమతి కవిత, రెండవ బహుమతి గంగామణి,గెలుపొందారు. వీరికి పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కె లక్ష్మి మొదటి బహుమతి అందజేశారు రెండవ బహుమతి పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ లక్ష్మి అందజేశారు మ్యూజికల్ చైర్ లో మొదటి బహుమతి లక్ష్మి, రెండవ బహుమతి తస్లీన్, లకుఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి కే రాజన్న అందజేశారు ఈ సందర్భంగా కే లక్ష్మి మాట్లాడుతూ ఆటలు శారీరకంగానే కాకుండా మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు ఈరోజు మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు ఆయన మహిళలను రెండవ శ్రేణి పౌరులుగా మాత్రమే చూస్తున్నారని మహిళలకు తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు మహిళా ప్రతిభకు తగిన గుర్తింపు దక్కాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అనసూయ సునంద జమున గంగవ్వ రాజవ్వ తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగకి ఊరెళ్తున్నారా తస్మాత్ జాగ్రత్త

## మందమర్రి సిఐ జి.మహేందర్ రెడ్డి

**మందమర్రి టౌన్, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్.**



సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని మందమర్రి మండల పరిధిలోని గ్రామాల ప్రజలు సంక్రాంతి పండుగకి సొంత ప్రాంతాలకు, బంధువుల గృహాలకు, విహార యాత్రలకు వెళ్లే వారు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.మహేందర్ రెడ్డి సూచించారు. ఈ పండగ సమయంలో దేవాపూర్, కాసిపేట, మందమర్రి రామకృష్ణాపూర్ పరిధిలోని ప్రజలు పోలీస్ శాఖ వారి పలు సూచనలు సలహాలను పాటించాలని సీఐ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో మీరు ఎక్కడికి వెళ్తున్నారనే విషయాలను సోషల్ మీడియాలో వెళ్ళడించవద్దని, స్వీయ రక్షణకై తమ గృహాల్లో సీసీ కెమెరా అమర్చుకోవటం మంచిదని, ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి సమాచారం అందించాలని తెలిపారు. ప్రయాణం చేయాల్సి వస్తే గనక విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని, ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇస్తే వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని, స్వీయ రక్షణకై గృహాల్లో సీసీ కెమెరాలను అమర్చుకుంటే అంతర్జాలంలో చరవానిలో ఎప్పటికప్పుడు మీ ఇంటిని, పరిసరాలను ప్రత్యేక్షంగా వీక్షించవచ్చని తెలిపారు. తప్పని సరి పరిస్థితుల్లో మీరు గనక ఊరు వెళ్తున్నప్పుడు వారికి ఇంటి పరిసరాలను గమనించండని పక్కింటి వారిని చెప్పాలని, ఇంటికి తాళం వేసిన అనంతరం తాళం కనబడకుండా పరదా కప్పాలని, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేస్తే మంచిదని, నేరస్థులు గమనించకుండా ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలని, తమ ఏరియాలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని సీఐ మహేందర్ రెడ్డి మండల పరిధిలోని ప్రజలకు సూచించారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం..ఎంపిడిఓ శ్రీనివాస్ రావు

## ..రక్తహీనతపై ఆరోగ్య శిబిరం

**ముధోల్, జనవరి12,సూర్య మేజర్ న్యూస్**

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఎంపిడిఓ శ్రీనివాస్ రావు అన్నారు. తానూర్ మండలంలోని దహగాం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో గురువారం భేటి బచావ్-భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా రక్తహీనతపై అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని, పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పౌష్టికాహారం అందిస్తుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారంను గర్భిణీలు ,బాలింతలు, చిన్నారులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సావిత్రబాయి సాయినాథ్, పిహెచ్సి సూపర్ వైజర్ ఖాసీం అబ్బాసి, ఆర్ఐ మోహన్, ఐసిడిఎస్ సూపర్ వైజర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## బైంసా మండల పరిషత్ లో నూతనంగా కొలువుదీరిన ఎంపీపీ,వైస్ ఎంపీపీ సభ్యులు

**బైంసా, జనవరి12,సూర్య మేజర్ న్యూస్**

బైంసా మండలం ఎంపీపీ,వైస్ ఎంపీపీ లు ఇటీవలే రాజీనామా చేసి పదవి నుండి వైదొలగిన సంగతి తెలిసిందే.కాగా బైంసా మండల పరిషత్ కార్యాలయంలో ముధోల్ శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో నూతన బైంసా మండల అధ్యక్షునిగా ఎం.డి అబ్దుల్ రజాక్,ఉప అధ్యక్షులుగా అంగోల్ల సర్దార్రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.ఈ సందర్భంగా వారు నిష్పక్షపాతంగా మండల అభివృద్ధికి తమ వంతుగా శాయశక్తులా కృషి చేస్తామని ప్రమాణం చేశారు.ఇందులో ఆయా గ్రామాల్లో సర్పంచులు, జెడ్పీటీసీ లు,ఎంపీటీసీలు,మాజీ ఎంపీపీలు,బిజెపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి

**పెంబి, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్:**

వివేకానంద జయంతి సందర్భంగా పెంబి మండల కేంద్రంలో శ్రీ చేయూత యూత్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించడం జరిగింది. వివేకానందుడి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, రవి, సతీష్, రమేష్, అశోక్, రాకేష్, పోశం, శేఖర్,సందీప్, అఫ్రోజ్ ఖాన్,అమర్, షారు ఖాన్ యూత్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

వివేకానంద పాఠశాలలో...

పెంబి మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో వివేకానంద చిత్ర పటానికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో పాఠశాల కరస్పాండంట్ పుప్పాల మల్లేష్, గోవింద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తా

**నిర్మల్ జనవరి 12, సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు రాజేశ్వర్, నాయకులు అశోక్, శశిరాజ్, ప్రభాకర్, ఆర్. రాజేశ్వర్, అరుణ్, సాయి కృష్ణ, ప్రవీణ్, ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని సూక్తులను ఆచరించండి..బీసీ యువజన సంఘం నాయకులు

**మందమర్రి టౌన్, జనవరి 12, సూర్య మేజర్ న్యూస్.**

స్వామి వివేకానంద జీవిత చరిత్రను, సూక్తులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని బీసీ యువజన సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ ను కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద పిన్న వయసులోనే ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకొని, ఆధ్యాత్మిక విషయాలపై సనాతన ధర్మం గురించి విశ్వానికి ఉపన్యాసం ఇచ్చిన మొట్టమొదటి వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండి లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యం వైపు ప్రయాణించాలని వారు కోరారు. యువత ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి ప్రశాంత వాతావరణంలో లక్ష్యసాధన సాధించేందుకు కృషి చేయాలని బీసీ యువజన సంఘం నాయకులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు రాంశెట్టి నరేందర్, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి పైడిమల్ల నర్సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయబారపు కిరణ్, బీసీ సంఘం నాయకులు బత్తుల సతీష్, ఎండి జమాల్, సుజిత్, సాగర్, అన్వేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కవికి ఉత్తమ పురస్కారం

**నిర్మల్ జనవరి 12, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా అనంతపేట్ కు చెందిన యువ కవికళాకారుడు పోలీస్ భీమేష్కు ఉత్తమ రచయిత పురస్కారం లభించింది. తెలంగాణ సారస్వత పరిషత్ వేదికగా హైదరాబాద్ నేషనల్ ప్రీమియర్ అవార్డును రవి యూనివర్సిటీ వారు అందజేశారు. పురస్కారాన్ని ఐఏఎస్ శ్రీనివాస్, జబర్దస్త్ సినిమా నటుడు షేకింగ్ శేషుచేతుల మీద అందజేశారు. సామాజిక మాధ్యమాలలో తనదైన శైలిలో రచనలు చేసినందుకు ఈ ప్రీమియర్ అవార్డు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.